**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 223 | volume: 1, Issue:223 | గురువారం 12 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : 3.00

## విదేశాల్లో చిక్కుకున్న భారతీయులను తీసుకొస్తాం ప్రధాని నరేంద్ర మోదీ



**కోచి:** ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయులను దేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఎవ్వరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. బుధవారం కేరళ రాష్ట్రంలోని కోచిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. త్వరలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో చిక్కుకున్న భారతీయులకు తగిన సాయం అందిస్తున్నామని మోదీ తెలిపారు. వారి క్షేమం, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. గల్ఫ్ దేశాల్లో భారతీయుల రక్షణకు సహకరిస్తున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పనిచేస్తూ భారతీయులకు సహాయం అందిస్తున్నాయని చెప్పారు.ప్రపంచం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ఈ అంశంపై రాజకీయాలు చేయడం తగదని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల సమస్యలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించకూడదని సూచించారు. దేశ యువత డ్రోన్ల తయారీలో సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేదని కూడా వ్యాఖ్యానించారు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లో యువత ప్రారంభించిన సంస్థలు ఆధునిక సాంకేతికతలో ముందుకు సాగుతున్నాయని మోదీ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాలు సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమికి కేరళలో ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. అభివృద్ధి ఎలా ఉండాలో చూపిస్తామని ప్రధాని మోదీ తెలిపారు.

## ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం దేశంపై పడుతోంది: కేటీఆర్




**హైదరాబాద్:** దేశంలో ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని భారత రాష్ట్ర సమితి నాయకుడు కేటీఆర్ అన్నారు. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం ప్రభావం భారత్‌పై కూడా పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యల కారణంగా హోటళ్లు మూసివేయాల్సిన పరిస్థితి వస్తోందని హోటల్ అసోసియేషన్లు చెబుతున్నాయని తెలిపారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇతర దేశాలపై ప్రభావం చూపుతాయని కేటీఆర్ అన్నారు. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఈ యుద్ధం కూడా అలాంటి ప్రభావాన్ని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన సరఫరా, వాణిజ్య రంగాలపై ఈ పరిస్థితులు ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. యుద్ధాల్లో పాల్గొంటున్న దేశాల నాయకత్వంపై కూడా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాల్లో పాల్గొంటున్న దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు, ముఖ్య నాయకులు ఎక్కువగా పురుషులేనని అన్నారు. ప్రపంచ చరిత్రలో మహిళా నాయకులు తమ దేశాలను యుద్ధంలోకి నెట్టిన ఉదాహరణలు చాలా తక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సమాజంలో మహిళా నాయకత్వానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. మహిళలు నాయకత్వం వహిస్తే శాంతి, సహకారం వంటి విలువలు బలపడే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం శాంతియుత దిశగా ముందుకు సాగేందుకు మహిళా నాయకత్వం కీలక పాత్ర పోషించగలదని కేటీఆర్ అన్నారు.

## నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**-న్యూఢిల్లీలో జల్ మహోత్సవ్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి...**
**-భవిష్యత్ తరాల కోసం నీటి సంరక్షణపై పిలుపు...**
**-జల్ మహోత్సవ్ ప్రజా ఉద్యమంగా మారాలని ఆకాంక్ష...**

**న్యూఢిల్లీ:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో నిర్వహించిన 'జల్ మహోత్సవ్–2026' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరమని రాష్ట్రపతి తెలిపారు. నీటి కొరత సమస్యను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం ముఖ్యమని ముర్ము అన్నారు. నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ, నీటి సంరక్షణను రోజువారీ జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నీటిని వృథా చేయకుండా బాధ్యతతో వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును రక్షించవచ్చని పేర్కొన్నారు. దేశంలో నీటి భద్రత కోసం ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలని రాష్ట్రపతి సూచించారు. నీటి వనరుల పరిరక్షణకు సామూహిక కృషి అవసరమని ఆమె అన్నారు. ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.'జల్ మహోత్సవ్' కార్యక్రమం దేశవ్యాప్తంగా నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంచే వేదికగా నిలుస్తుందని ముర్ము ఆశాభావం వ్యక్తం చేశారు. నీటి భద్రత కోసం ఇది ఒక ప్రజా ఉద్యమంగా మారి దేశ ప్రజలను చైతన్యపరుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి అవమానం



**హైదరాబాద్:** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో శాసనసభ స్పీకర్ వెలువరించిన తీర్పు ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నల్లా రామచందర్ రావు విమర్శించారు. నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి కొద్ది కాలంలోనే పార్టీ మారి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. ఇంత స్పష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ అది పార్టీ ఫిరాయింపు కాదని స్పీకర్ తీర్పు ఇవ్వడం ఆశ్చర్యకరమని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రజల తీర్పును, ప్రజాస్వామ్య విలువలను అవమానించడం వంటిదేనని వ్యాఖ్యానించారు. ప్రజల ముందే జరిగిన ఘటనను కూడా ఫిరాయింపుగా పరిగణించకపోవడం విచారకరమని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకత్వాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగంగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడతామని చెప్పే కాంగ్రెస్ పార్టీ ఈ పరిస్థితిని ఎలా సమర్థిస్తుందో స్పష్టం చేయాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. స్పీకర్ తీర్పు రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తీరని అవమానమని నల్లా రామచందర్ రావు పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రం- చమురు మార్గాలపై ఉద్రిక్తత



**డెస్క్:** ఇరాన్ మరియు అమెరికా ఇజ్రాయెల్ కూటమి మధ్య జరుగుతున్న యుద్ధం 12వ రోజుకు చేరుకుంది. బుధవారం తెల్లవారుజామున ఇరాక్ రాజధాని బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని అమెరికా దౌత్య మద్దతు కేంద్రంపై డ్రోన్ల దాడి జరిగింది. మొత్తం ఆరు డ్రోన్లు ఈ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకోగా, వాటిలో ఐదింటిని అమెరికా రక్షణ వ్యవస్థలు గాలిలోనే కూల్చివేశాయి. ఒక డ్రోన్ కార్యాలయ ప్రాంగణాన్ని తాకడంతో స్వల్ప నష్టం జరిగినప్పటికీ ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. అదే రోజు ఉదయం ఇరాన్ ఇజ్రాయెల్‌పై భారీ క్షిపణి దాడులు చేసింది. టెల్ అవీవ్, హైఫా నగరాలను లక్ష్యంగా చేసుకుని అనేక క్షిపణులను ప్రయోగించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. అంతేకాకుండా బహ్రెయిన్‌లో ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరంపై కూడా ఇరాన్ దాడులు చేసినట్లు సమాచారం. దీనికి ప్రతిగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌లోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన 16 నౌకలను ధ్వంసం చేసినట్లు అమెరికా వెల్లడించింది. ఇంధన సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తీవ్రంగా మార్పులకు లోనవుతున్నాయి.

## అమెరికా టెక్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరిక



**డెస్క్:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇజ్రాయెల్‌తో సంబంధం ఉన్న అమెరికా సాంకేతిక సంస్థల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇరాన్‌పై దాడుల కోసం ఈ సంస్థల సాంకేతికతను ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తూ వాటిని లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్జీసీ అనుబంధ వార్తా సంస్థ తెలిపింది. ఈ జాబితాలో ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్‌తో పాటు మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్‌విడియా, ఒరాకిల్, పాలంటీర్ వంటి ప్రముఖ సాంకేతిక సంస్థలు ఉన్నట్లు వెల్లడించింది. గల్ఫ్ దేశాల్లో క్లౌడ్ ఆధారిత సేవలు అందిస్తున్న కొన్ని కార్యాలయాలు కూడా ఈ లక్ష్యాల్లో భాగమని పేర్కొంది.అమెరికా, ఇజ్రాయెల్‌కు సంబంధించిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఐఆర్జీసీ హెచ్చరించింది. ఈ సంస్థల మౌలిక సదుపాయాలు తమపై జరుగుతున్న దాడులకు సహకరిస్తున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. లక్ష్యంగా పేర్కొన్న ప్రాంతాలకు ఒక కిలోమీటరు పరిధిలో ఎవరూ ఉండవద్దని సూచించింది. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలతో అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనలు మరింత పెరుగుతున్నాయి.

# పంట కు సాగునీరు విడుదల చేయాలని రైతుల ధర్నా రాస్తారోకో

**-వేసిన పంటలు ఎండిపోతున్నాయి...**
**-నీళ్లు విడుదల చేయకపోతే మరింత ఆందోళన చేస్తాం...**
**-రాయపోల్ మండలం వీర నగర్ స్టేజి వద్ద రోడ్డుపై బైఠాయించి మూడు గ్రామాల రైతులు ఆందోళన...**
**-పోలీసులు నీళ్లు విడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు...**

**రాయపోల్ మార్చి 11 మన వార్త:.** కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి రామాయంపేట కెనాల్ ద్వారా వస్తున్న గోదావరి జిల్లాలను తమ గ్రామాలకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిద్దిపేట జిల్లా రాయపోల్



మండలం వీరనగర్ స్టేజి వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి రెండు గంటలపాటు ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. చెరువులు నింపుకోవడానికి కాల్వ ఉన్నప్పటికీ నీళ్లు విడుదల చేయడంలో సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగారెడ్డి పల్లి గ్రామ రైతులు మాట్లాడుతూ చెరువు కింద వేసిన పంటలు ఎండిపోయే దశకు వచ్చాయని రామయంపేట్ కెనాల్ ద్వారా చెరువు నింపి పంటలను కాపాడాలని గ్రామానికి చెందిన రైతులు వాపోయారు. లింగారెడ్డిపల్లి. అంకిరెడ్డిపల్లి. రాంసాగర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్య లో తరలివచ్చి తమకు పంట పొలాలకు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. తలాపున కెనాల్ ఉన్నప్పటికీ తమ చెరువులోకి నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని ఆయా గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేసినప్పటికీ చెరువుల్లో నీరు ఇంకిపోవడంతో ఆయకట్టు కింద ఉన్న వరి పంట పొలాలు ఎండిపోయే దశకు వస్తున్నాయని.దీంతో అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని వెంటనే రామాయంపేట కెనాల్ ద్వారా మూడు గ్రామాల చెరువులకు నీళ్లు విడుదల చేయాలని లేనిపక్షంలో తాము రోడ్డుపై ఆందోళన విరమించి ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. దీంతో రైతుల ఆందోళన తెలుసుకున్న రాయపోలు ఎస్సై మానస అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. అయినప్పటికీ వారు వినిపించుకోకుండా ఆందోళన చేశారు. ఎస్సై మానస రైతులతో మాట్లాడుతూ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన నిర్మించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల రైతులు. లింగారెడ్డి పల్లి సర్పంచ్ స్వామి. ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కొండూరు ఎస్సీ వార్డులో పది లక్షల సిసి రోడ్డు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 11** సిరికొండ మండలం కొండూరు గ్రామం ఎస్సీ వాడలో పది లక్షల సిసి రోడ్డు పది లక్షల డ్రైనేజీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్మల లత భాస్కర్ రెడ్డి సర్పంచ్ మిద్దెల రవీందర్, సల్ల చిన్న రాజన్న, మహేందర్, సూర్య, సుమన్, వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాకాల పాఠశాలలో ఫేస్ రికగ్నిషన్ హాజరు వివరణ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 11** పాకాల ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో ఫేస్ రికగ్నిషన్ (పేస్ రికగ్నిషన్ ) టెక్నాలజీ ద్వారా హాజరు నమోదు చేసే విధానం అమలు చేస్తున్నారు. ఈ విధానంలో:విద్యార్థులు లేదా ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చినప్పుడు మొబైల్ యాప్ లేదా కెమెరా ద్వారా ముఖాన్ని స్కాన్ చేస్తారు.ఆ ఫోటోను సిస్టమ్ గుర్తించి ఆటోమేటిక్‌గా హాజరు నమోదు చేస్తుంది.దీంతో నకిలీ హాజరు ( ప్రాక్సీ అటెండన్స్ ) ఉండకుండా నియంత్రించవచ్చు.హాజరు వివరాలు వెంటనే సర్వర్‌కి అప్లోడ్ అవుతాయి.అధికారులు కూడా రియల్ టైమ్‌లో హాజరు వివరాలు చూడగలరు.సమయం తెలుగు +1 ఎందుకు ఈ విధానం తీసుకొచ్చారు?ఉపాధ్యాయులు లేదా విద్యార్థులు స్కూల్‌కు రాకపోయినా హాజరు వేయడం వంటి సమస్యలు తగ్గించడానికి పారదర్శకత పెంచడానికి డిజిటల్ విధానం ద్వారా స్కూల్ నిర్వహణ మెరుగుపరచడానికి సమయం తెలుగు ప్రయోజనాలు హాజరు కచ్చితంగా నమోదు అవుతుంది నకిలీ హాజరు ఉండదు ప్రభుత్వానికి స్కూల్ డేటా సులభంగా అందుతుంది విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుంది. అని ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మరియు టీచర్ చాంద్ పాషా తెలిపారు.


# విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు కట్ల చంద్రశేఖర్ రెడ్డి



**-పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ...**

**శేరిలింగంపల్లి,మార్చి 11 (వన వార్త ప్రతినిధి)**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో ఉన్న న్యూ నేషనల్ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాల, చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్, పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సామాజిక కార్యకర్త కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పరీక్షలకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పెన్‌లు, పెన్సిళ్లు, స్కేలు, ఎరేజర్‌లు తదితర విద్యా సామగ్రితో కూడిన పరీక్షా కిట్లను అందజేశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలంటే విద్య ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యతోనే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల నిర్వహణాధికారులు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానికులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు..

# నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం రైల్వే గేటు మూసివేత



SOUTH CENTRAL RAILWAY

**నిజామాబాద్ జిల్లా ఆర్ సి రిపోర్టర్ పి. సుధాకర్ (మన వార్త ) మార్చి 11** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలో రైల్వే గేటు మూసివేయడం జరుగుతుందని ప్రయాణికులు రేపటినుండి అనగా తేదీ 12 నుండి 16 వ తేదీ సాయంత్రం వరకు ఇందలవై రైల్వే గేటును అత్యవసర రిపేర్ పనుల నిమిత్తము మూసివేస్తు నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించి ప్రత్యామ్నాయ వర్గాల ద్వారా గమ్మ స్థానాలకు చేరుకొని రైల్వే అధికారులకు సహకరించాలని అధికారులు తెలిపారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి సిర్నపల్లి స్టేషన్ల మధ్య కిమీ 482/9 ,483/0 వద్ద ఉన్న రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 198T ను అత్యవసర రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనుల కారణంగా తాత్కాలికంగా మూసివేయడం గురించి.ఇందల్‌వాయి సిర్నపల్లి రైల్వే స్టేషన్ల మధ్య కిమీ 482/9 ,483/0 వద్ద ఉన్న లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 198T, ఇది నేషనల్ హైవే నుండి సిరికొండ, భీంగల్ ప్రాంతాలకు వెళ్లే రహదారిని కలుపుతుంది. రైల్వే ట్రాక్ అత్యవసర పునరుద్ధరణ పనుల కారణంగా ఈ గేట్‌ను 12-03-2026 ఉదయం 08:00 గంటల నుండి 16-03-2026 సాయంత్రం 06:00 గంటల వరకు రోడ్డు రాకపోకలకు మూసివేయబడుతుంది.ఈ పనులు జరుగుతున్న సమయంలో సిరికొండ వైపు వెళ్లే వాహనాలను దిచ్‌పల్లి కమలాపూర్ తిర్మన్‌పల్లి (ఇందల్‌వాయి స్టేషన్) మార్గం ద్వారా మళ్లించబడతాయి.పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ అధికారులు రైల్వే గేట్ వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరడమైనది.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు ఆహ్వానం...




**-పత్రిక ప్రతిష్ట చేసిన సర్పంచ్ రజిత వెంకటేశం...**

**ఇల్లంతకుంట,మార్చి 11 (మన వార్తా ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని సీతారాముల దేవాలయంలో ఈనెల 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా బుధవారం పత్రిక ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ వేద పండితులు, గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పత్రిక ప్రతిష్ట చేసి గ్రామ ప్రజలందరినీ మహోత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు,మాజీ మార్కెట్ డైరెక్టర్లు,స్థానిక వార్డు సభ్యులు,ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం పరుశురాం,మండల రిపోర్టర్ బొంగోని రాజు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు 2కే రన్...



**-మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత...**
**-మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం....**

**మధిర, మార్చి11( మన వార్త)**ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని మున్సిపల్స్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.బుధవారం మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో 2 కే రన్ కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ కోన ధని కుమార్,పట్టణ సీఐ దోమల రమేష్,మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని,ప్రజల్లో ఆరోగ్యం పై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేస్తూ అందరినీ భాగస్వాములు చేద్దామని చెప్పారు.పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది మధిర మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో ఉన్నాము ఆదిశగానే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పోలీస్ శాఖ, వాకర్స్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్ నగర్ కాలనీలో పాదయాత్ర...

**-సీసీ రోడ్ల అభివృద్ధిపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలన...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చి 11 మన వార్త :**మచ్చ బొల్లారం మున్సిపల్ పరిధి లోని రైల్ నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 & 191 ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో



అవసరమైన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించి, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో సదుపాయాల అభివృద్ధికి అవసరమైన చర్యలపై కాలనీ వాళ్లతో చర్చించారు.ఈ కార్యక్రమంలో రైల్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొని కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ తదితర సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.మచ్చ బొల్లారం మున్సిపల్ కార్పొరేషన్ జోన్ కార్యాలయంలో జోన్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ ను స్థానికులతో కలిసి రాజ్ జితేందర్ నాథ్ కలిశారు. ఈ సందర్భంగా న్యూ బంజారా కాలనీలో కొత్త సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అలాగే ప్రెసిడెన్సీ కాలనీ నివాసితుల తరఫున ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ మరో ప్రతినిధి పత్రాన్ని జోన్ కమిషనర్‌కు అందజేశారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సురేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.అనంతరం మల్కాజ్‌గిరి లోని జడ్‌పి బాయ్స్ హై స్కూల్‌ను సందర్శించిన రాజ్ జితేందర్ నాథ్,విద్యార్థుల పరీక్షలను దృష్టిలో ఉంచుకుని 500 మందికి పైగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్లు, పెన్సిల్స్ మరియు స్కేల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మల్కాజ్‌గిరి నాయకులు వెంకటేష్ యాదవ్, కపిల్, సతీష్, సంపత్ గౌడ్, శ్రీరామ్ యాదవ్, సంతోష్, రామ్ దాస్, గణేష్, రాజు, అమర్, అజయ్, కిషోర్, సురేష్ సింగ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మొక్కలు నాటిన మెదక్ ఎమ్మెల్యే...



**రామాయంపేట మార్చి 11( మన వార్త (ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీలోని యాదాద్రి పార్కులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి భవిష్యత్తు ఉండాలని ఉద్దేశంతో మొక్కలు నాటడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని దానిలో భాగంగానే నేడు మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతూ రామాయంపేట మున్సిపాలిటీని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్పర్సన్ నవనీత గణేష్, కౌన్సిలర్లు బైరం స్వప్న కుమార్, డాకి శ్యామల స్వామి, పుట్టి సందీప్, దేవుని రంజిత్, కుమార్, నాయకులు చింతల యాదగిరి, డాకిస్వామి, బైరం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవల్గోట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పి.వనిత ఎస్ఎస్ సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 11** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో గ్రామ సర్పంచ్



శ్రీమతి పి.వనిత SSC-2026 బ్యాచ్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. మా గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల మీరు చూపుతున్న సహాయానికి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ పాఠశాల మేడమ్ మరియు ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల వనిత సర్పంచ్, హెడమాస్ట్, సంధ్యారాణి, టీచర్. బాలయ్య ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మొదటి సాధారణ సర్వసభ్య సమావేశం...



**రామాయంపేట మార్చి 11( మన వార్త ప్రతినిధి )** రామయంపేటకు పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని 10 సంవత్సరాల పాలనలో రామయంపేట పూర్తిగా అభివృద్ధిలో కుంటుపడిందని, గత పాలకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమీ తెలియదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు, రామాయంపేట మున్సిపల్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ నేడు మొట్టమొదటి సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు ముందుగా మున్సిపల్ మొదటి సమావేశం పురస్కరించుకొని నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మహంకాళి దేవాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం మున్సిపల్ సమావేశం కు కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీగా తరలి వెళ్లారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బెజవాడ లావణ్య నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు మున్సిపల్ పట్టణంలోని అభివృద్ధి పనుల కోసం చేసిన ఖర్చులు చేసిన తీర్మానాలపై నివేదికను మున్సిపల్ అధికారులు చదివి వినిపించారు ఐదవ వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ లోనే ఐదవ వార్డు అతిపెద్ద వార్డు అని సుమారు ఐదు కిలోమీటర్ల మేర ఈ వార్డు ఉంటుందని అభివృద్ధి కోసం నిధులు కూడా ఈ వార్డుకు ఎక్కువగా కేటాయించాలని ఆమె కోరారు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధిలో పూర్తిగా కుంటుపడిందని రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం సహకరిస్తామని మున్సిపల్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆయన కోరారు అదే విధంగా రామాయంపేటకు రెవెన్యూ డివిజన్ తీసుకురావాలని ప్రతి ఎక్స్ప్రెస్ బస్సు రామాయంపేటలో ఆపే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు, ఏడవ వార్డు కౌన్సిలర్ బెజవాడ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఇంకా ఇల్లు లేని నిరుపేదలు చాలా ఉన్నారని రామాయంపేట మున్సిపాలిటీకి మరో 300 ఇండ్లు మంజూరు చేయాలని, రామాయంపేట మున్సిపాలిటీకి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ప్రత్యేక దృష్టి సారించి పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య నాగరాజు వైస్ చైర్పర్సన్ నవనీత గణేష్,మున్సిపల్ కమిషనర్ బి శ్రావణ్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, తోపాడు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

## వివిధ కాలనీల డ్రైనేజ్ సమస్యపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కాలనీవాసులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 11 మన వార్త :** మల్కాజ్‌గిరి నియోజకవర్గ అల్వాల్ సర్కిల్ పరిధి లోని పలు కాలనీలలో కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్య పరిష్కారం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ ప్రతి నిధులు కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏడు కాలనీలకు సంబంధించిన డ్రైనేజ్ పనుల పురోగతిపై ఎమ్మెల్యే తో వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సంబంధిత డ్రైనేజ్ అభివృద్ధి పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. పనులు త్వరలోనే పూర్తి చేసి కాలనీలలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి పరిధిలోని మెస్ కాలనీ, శ్రీనివాసిక కాలనీ, కాశీపురం కాలనీ, గ్రీన్ లాండ్స్ కాలనీ, గంగా అవెన్యూ, సాన్వి ప్రైడ్, ఎంహెచ్ఆర్ కాలనీ వంటి ఏడు కాలనీలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాప్తి చెందడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమస్యను పూర్తిగా పరిశీలించి, ఇప్పటికే చేపట్టిన డ్రైనేజ్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. పనులు పూర్తయ్యాక కాలనీలలో నీటి నిల్వ సమస్య తగ్గి, ప్రజలకు మెరుగైన పౌర సదుపాయాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 134వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు రాచకొండ వెంకటేష్, అలాగే సంబంధిత కాలనీల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటైతే కాలనీలలో పరిశుభ్రత పెరిగి, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చొరవతో ఈ సమస్య త్వరలోనే పూర్తిగా పరిష్కారమవుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వాడబలిజలా సమీక్షా సమావేశం...

**-విధ్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పానేం సురేష్ కు సన్మానం...**
**-హాజరైన వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డ|రా దామోదర్...**

**వాజేడు మార్చి 11 మనవార్త** మండలంలోనీ కొరకల్ గ్రామంలో బుధవారం రోజున రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య ఆధ్వర్యంలో వాడబలిజ సేవా సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డ|రా దామోదర్ మాట్లాడుతూ మన వాడబలిజలో మనం అందరం సభ్యత్వం తీసుకోవాలని, లోన్స్ వినియోగించుకోవాలని అన్నారు. చదువులో వాడబలిజ కులస్థులు వెనుకబడి ఉన్నారని అన్నారు. వాడబలిజ కులస్థులలో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పానేం సురేష్ కు అవార్డు రావడంతో సంఘం వారు సన్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొల్లె ఆదినారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లె దేనర్జన్,జిల్లా ఉపాధ్యక్షులు గారా తిరుపతి,మండల అధ్యక్షులు గార నాగార్జున, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు,బొల్లె కృష్ణార్జునరావ్,కొప్పుల రఘుపతి,సాంబశివరావు,మండల కోశాధికారి సురేష్,మండల ఉపాధ్యక్షులు తునూర్ రఘు బాబు, మండల కమిటీ గ్రామ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సర్పంచ్ ఆధ్వర్యంలో చెత్తను తొలగించిన పాలకవర్గం



**చిన్న శంకరంపేట మార్చి 11 ( మన వార్త ప్రతినిధి )** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో సర్పంచ్ క్యాతమ్మ ఉప సర్పంచ్ నర్ర కిష్టయ్య, ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించారు, అదేవిధంగా రోడ్లన్నిటిని కూడా శుభ్రపరిచారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సంతోష్ తోపాటు ఉప సర్పంచ్ కిష్టయ్య వార్డు సభ్యులు భూపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించడంతోపాటు రోడ్లన్నీ శుభ్రం చేయడం జరిగిందని ప్రజలు కూడా తమ ఇంటి పరిసర ప్రాంతాలు అన్ని శుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ క్యాతమ్మ నారాయణ,తో పాటు ఉపసర్పంచ్ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్, పాలకవర్గ సభ్యులు భూపాల్, శంకర్, గణేష్, శ్రీశైలం వరలక్ష్మి, సంతోష బల్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టించే ప్రయత్నం చేసిన రైతులు



**ఎల్లారెడ్డిపేట మార్చి :11(మన వార్త ప్రతినిధి )** రెండు ఇసుక ట్రాక్టర్లతో పారిపోయిన ఇసుక మాఫియా ఇసుక ట్రాక్టర్లను సెల్ పోన్ లో రికార్డు చేసి పోలీసులకు అప్పగించిన రైతులు ఆదారాలతో రెవిన్యూ మైనింగ్ పోలీసు అదికారులకు బుధవారం పిర్యాదు చేయనున్న రైతులు ఎల్లారెడ్డిపేట మండలం పదిర హరిదాస్ నగర్ గ్రామాల మధ్య గల చిట్టి వాగులో మంగళవారం రాత్రి ఇసుక మాఫియా గాళ్ళు రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలించుక పోతుండగా అదే గ్రామానికి చెందిన సమీప పోలాల రైతులు పట్టుకొనే ప్రయత్నం చేశారు, అట్టి ట్రాక్టర్లలో లోడ్ చేసిన ఇసుక ను ట్రాక్టర్ నెంబర్ లతో సహా సెల్ పోన్లో రికార్డు చేసి పోలీస్ 100 డయల్ నెంబర్ కు స్థానిక విలేకరుల కు ఫోన్ చేయగా ఇద్దరు పోలీసులు మంగళవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఘటన స్థలానికి చేరుకునే లోగా టి జి 23 టి 2085 , టి ఎస్ 17 టి 4887 నెంబర్ ట్రాక్టర్లు ఇసుక లోడ్ లతో పారిపోయారు, చిట్టీ వాగు నుండి అదికారులు అనుమతులు ఇవ్వకున్న ఇసుక మాపియా గాళ్ళు తరచుగా అదికారుల కళ్ళుగప్పి అక్రమంగా ఇసుక తరలించుకపోవడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి మా పోలాలకు నీరు అందక ఎండిపోయేప్రమాదం ఉందని చిట్టి వాగు సమీప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, సెల్ పోన్లో రికార్డు చేసిన ఆదారాలతో బుధవారం రెవెన్యూ పోలీసు మైనింగ్ అదికారులకు ఇసుక మాఫియా గాళ్ళ పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు

## వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలి

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలి...**
**-నర్సరీలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు మార్చి 11 మనవార్త** ప్రజలకు వేసవికాలం దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడి కలగకుండా చూడాలని,మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు చర్యలు తీసుకోవాలని,నర్సరీ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు.బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,సంపత్ రావు, డి ఆర్ డి ఓ,డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ, హౌసింగ్ పి డి లతో కలిసి త్రాగునీరు,ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై వాజేడు, వెంకటాపురం,కన్నాయిగూడెం, మంగపేట,ఏటూరు నాగారం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సంపత్ రావు, డి ఆర్ డి ఓ, డి పి ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ లతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకం పై తాడ్వాయి, గోవిందరావు పేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వేరు వేరు గా సమీక్షించిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని,చేతి పంపులు, పైప్‌లైన్ల మరమ్మతులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని,అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్లాబ్ లెవెల్ పూర్తయిన ఇళ్లను గృహప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడాలన్నారు.రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండేలా నర్సరీలలో మొక్కలను పెంచాలని,మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ,అవి ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి నర్సరీలో గ్రీనరీ పెంపొందించేలా ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈలు, ఏ ఈ లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ సెక్రటరీలు, ఈ డి ఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో వెలుతిరిగిన ఉపాధి కూలీలు...



**-పాత పద్ధతిన ఉపాధి పనులు నిర్వహించాలని కూలీల నిరసన...**

**చిన్న శంకరంపేట మార్చి 11( మన వార్త ప్రతినిధి)** పాత సిస్టం ప్రకారమే పనులు కల్పించాలని ఫోటోలు క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయక ఇంటికి వెళ్లడం జరుగుతుందని అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు, చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో అటవీ ప్రాంతంలోని కాముని చెరువు సమీపంలో ఉపాధి పనులలో భాగంగా కందకాల తవ్వకం చేపట్టారు, ఉదయం ఏడు గంటలకు పనులు చేపట్టే ప్రదేశానికి సుమారు 70 మంది కూలీలు పనులు చేసేందుకు వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి వారి ఫోటో క్యాప్చర్ చేయడం కోసం ఏడు గంటల నుండి సుమారు పది గంటల వరకు కొంతమంది ఫోటోలు మాత్రమే క్యాప్చర్ కావడంతో వారు మాత్రమే పని చేపట్టారు, ఫోటో దీంతో క్యాప్చర్ కాలేని కూలీలు ఇంటికి తిరిగి వెళ్లారు ఉపాధి పనులు పాత సిస్టం ప్రకారమే కొనసాగించాలని ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు చేసేందుకు ఉదయం ఏడు గంటలకే పని ప్రదేశాలకు వెళ్లడం జరిగిందని, నూతనంగా చేపట్టిన ఫోటో క్యాప్చర్సిస్టమ్ లో ఫోటోలు క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయలేకపోతున్నామని ఉదయం ఏడు గంటలకు వస్తే 10 గంటలకు ఫోటో క్యాప్చర్ కావడంతో నాలుగు గంటల పాటు పూర్తిగా ఎండలోనే పనులు చేయవలసి వస్తుందని దీంతో అనారోగ్యాల పాలవడం కావడం జరుగుతుందని సుమారు మూడు కిలోమీటర్ల దూరం వచ్చి పనులు చేపట్టడం జరుగుతుందని వారు వాపోయారు ఫోటో క్యాప్చర్ కానీ ఉపాధి కూలీలు ఇంటికి తిరిగి వెళ్ళిపోయారు, పనులు లేని సమయంలోనే ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని దీంతో ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోయారు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి తోపాటు పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, ఉపసర్పంచ్ మల్లేష్, అక్బర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## చలో గాంధీ భవన్ పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి మార్చి 11 మనవార్త ప్రతినిధి** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ విభాగం నూతన అధ్యక్షునిగా గురువారం రోజున గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న మానకొండూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ చలో గాంధీ భవన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ మాట్లాడుతూ జిల్లా నుండి వేలాది మంది దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నందిపాక భాస్కర్ వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పుట్ట తిరుపతి కాజీపేట మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు రామ్ రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## 17వ వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




**గజ్వేల్ మార్చ్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 6వ రోజు తడిచెత్త, చెత్త పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ పద్మబాయి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి పారిశుద్ధ కార్మికులకు అందించాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ స్వచ్ఛ మున్సిపల్ గా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి, స్వప్న సురేష్, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కాముని మురళి, రొట్టెల శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అంశాలపై పట్టు సాధించాలి...



**జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మెదక్ మార్చి 11 ( మన వార్త ప్రతినిధి )** మహిళలకు ఆర్థిక అంశాలపై పట్టు రావడం అత్యంత అవసరమని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు బుధవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ మున్సిపల్ చైర్మన్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ ప్రతినిధులు అధికారతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని పరారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం సమాజం దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న తరహా వ్యాపారుల ప్రారంభించి స్వయం సమృద్ధిని సాధించవచ్చు అని తెలిపారు మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలో రుణ సౌకర్యాలు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపరిచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాను వెల్లడించారు ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఆర్థిక స్వాతంత్రం సాధించాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఆత్మవిశ్వాస ముఖ్యమని మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు మహిళల సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు మహిళలు అని రంగాలలో ముందుకు వచ్చి సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు అనంతరం మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ రాధిక, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి, డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, మహిళలు, మహిళ అధికారులు, తదితరులు.

## మధిర బార్ అసోసియేషన్ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల పర్వం

**-అధ్యక్ష పదవికి నలుగురు నామినేషన్ దాఖలు...**

**-వివరాలను వెల్లడించిన ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది చింతల గోపాల్...**



**మధిర మార్చి11( మన వార్త):**మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం బుధవారంతో ముగిసింది.చివరి రోజు అధ్యక్ష పదవికి బోజెడ్ల పుల్లారావు,పల్లపోతు కృష్ణారావు నామినేషన్ దాఖలు చేశారు.ఇప్పటికే ఈ పదవి కోసం చావలి రామరాజు,కావూరు రమేష్ నామినేషన్ దాఖలు చేయగా, తాజాగా మరో ఇద్దరు నామినేషన్ వేయడంతో మొత్తం అధ్యక్ష పదవి కోసం నలుగురు పోటీలో ఉన్నారు.అదేవిధంగా ఉపాధ్యక్ష పదవికి భైరవ భట్ల వెంకటరమణ,సూరంశెట్టి సునీత, ప్రధాన కార్యదర్శి పదవికి గంధం శ్రీనివాసరావు,కోట జ్ఞానేష్, పల్లపోతు కృష్ణారావు,కోశాధికారి పదవికి తూములూరి సంధ్య, నామినేషన్ దాఖలు చేశారు.జాయింట్ సెక్రెటరీ 1కి భైరవభట్ల వెంకటరమణ,కోట రమేష్,నామినేషన్ దాఖలు చేశారు.కోశాధికారి పదవికి తూములూరి సంధ్య, మహిళా ప్రతినిధికి మాధురి తేజ,జాయింట్ సెక్రెటరీ 2కి సూరం శెట్టి సునీత ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో వారి నామినేషన్లు సక్రమంగా ఉంటే వారు ఏకగ్రీవం కానున్నారు.

## బాధితులకు న్యాయం చేస్తాం పట్టణ అభివృద్ధికి సహకరించండి...



**రామయంపేట మార్చి 11 ( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో మెయిన్ రోడ్డు ను వెడల్పు చేసే సమయంలో అంబేద్కర్ విగ్రహం నుండి సుభాష్ విగ్రహం వరకు గల దుకాణాలు మరియు ఇండ్లు పోవడం జరుగుతుందని వ్యాపారస్తులకు ఇబ్బందులు కలుగుతాయని అటు వ్యాపారులకు ఇటు ఇండ్లు పోతున్న బాధితులకు న్యాయం చేసే విధంగా చూడాలని పలువురు వ్యాపారస్తులు మున్సిపల్ పాలకవర్గానికి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఏడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో ఎన్ని ఫీట్లు పోతుందో ఇంకా తెలవదని అనవసరంగా ఎవరో చెప్పిన మాటలు విని ఆందోళన పడకూడదని వ్యాపారస్తులు ఇంటి యజమానులతో మాట్లాడిన తర్వాతే రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపారు, సమస్యలు అన్నిటిని కూడా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకుపోయి పట్టణ అభివృద్ధికి పాటు పడతామని బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు,

## ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీలతను సన్మానించిన కలెక్టర్...



**చిన్న శంకరంపేట మార్చి 11 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీలతను మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ శాలువా మేమెంటో తో ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

## ఆపదసమయంలోఅపద్బాంధవుడిలా సహాయం చేసిన కర్తల్ మాజీజెడ్పిటిసి దశరథ్ నాయక్

**కల్వకుర్తి మార్చ్ 11 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోని మక్తమాదారం గ్రామపంచాయతీ కీ చెందిన అర్కోటం రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న హైదరాబాద్ హాస్పిటల్ లోమరణించడంజరిగింది.స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మృతుడు రామస్వామి కుటుంబానికి పరామర్శించి పార్థవ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి ఏలాంటి సాయం కావాలన్నా తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తన రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్ట్ తరపున 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలైన మాకు ఆపద సమయంలో అపద్బాంధవుడిలా కర్తాల్ మాజీ జడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ & లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ అండగా నిలిచారని తన ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం చేశారని వారికి తమ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో 150000 లక్షలతో తండాలో ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు



**కల్వకుర్తి.మార్చి 11 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంశంకర్ కొండ తండాలో పర్యటించిన టాస్క్ సీ.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలోఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో 1,50,000లక్ష యాబై వేలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఈరోజు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూనేను కల్వకుర్తి నియోజకవర్గంలో నా ప్రయాణం మా ఉమ్మడి గ్రామ పంచాయతీలో చౌదర్ పల్లి భాగం అయిన శంకర్ కొండ తండానుండేప్రారంభించానని,గత పర్యటనలో దాదాపు 15 లక్షలతో సి.సి రోడ్లు మొదలగు పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని,వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగాఉంటానని,ముఖ్యంగారక్షితత్రాగునీటిసౌకర్యంముఖ్యమైందని,అందులో భాగంగానే చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధివనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల నీరు కావొచ్చు ఆరోగ్యవంతమైన నీటిపైఅవగాహనరాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యంపాలవుతున్నారనినా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని మా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో అందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి తండాలో ప్రజలకు రక్షిత త్రాగు నీరు అందించే ప్రయత్నంలో భాగంగానే ఈరోజు శంకర్ కొండ తండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయడంజరిగిందని,ఈ వాటర్ ప్లాంట్ గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యభగత్,సంద్రలగడ్డ మొదలగు తండాలకు కూడా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యిందనితెలియజేశారు.నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూమా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని,మా శంకర్ కొండ తండాలో నుండే సుంకిరెడ్డి గారి ప్రయాణం ప్రారంభించడం మా అదృష్టంగాభావిస్తున్నామని,మా గ్రామంలో గతంలో కూడా15 లక్షల తో రోడ్ల నిర్మాణానికి సహకారం అందించి తండా అభివృద్ధిలో భాగం అయ్యారని,ప్రస్తుతం మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మాకు లక్షా యాభై వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా త్రాగు నీటి దాహార్తి తీరుస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో.సర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్,మాజీ సర్పంచ్ నారాయణ పలుగుతండ సర్పంచ్ రమేష్ నాయక్ మరియు శంకర్ కొండ వార్డు సభ్యులు కళ్యాణ్,గాన్సీరామ్,రవి,గోపాల్, రత్ని,బుజ్జి లతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్



**మంచిర్యాల జిల్లా, మర్చి 11(మనవార్త )** ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్ ను నియమించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని చీరాల లో అంబేద్కర్ భవన్ లో జరిగిన హ్యూమన్ రైట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ కు సంబంధించిన విషయాలపై చర్చ వేదిక నిర్వహించారు అనంతరం కొంతమందికి పదోన్నతులు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా హ్యూమన్ రైట్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీగా పవన్ కళ్యాణ్, కోఆర్డినేటర్ గా శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా ఉమెన్స్ వింగ్ సెక్రటరీగా మమతను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జనరల్ సోలమన్ రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ, ప్రజల పక్షాన ప్రజల కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

## ఉగాది రోజున కవి సమ్మేళనం...

**-ఈ నెల 19న ఇల్లంతకుంటలో నిర్వహణ కవుల నుంచి కవితలు ఆహ్వానం...**

**ఇల్లంతకుంట, మార్చి 11 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఈ నెల 19న ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు నవీన సాహితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాజమౌళి,కార్యదర్శి రణం మల్లేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సాంప్రదాయాన్ని అనుసరించి ప్రతి సంవత్సరం నిర్వహించే ఉగాది కవి సమ్మేళనాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బాలసాహితీ బంధు డాక్టర్ వాసరవేణి పర్శరాములు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఆసక్తి గల కవులు,రచయితలు ఉగాది కవితలను పంపవచ్చని,ఔత్సాహికులు కూడా కవితాగానం చేయవచ్చని కోరారు.పండుగ నేపథ్యం,ప్రాశస్త్యం,ప్రస్తుత మరియు రాబోయే కాలంలో సామాజిక జీవనంపై అంశాలతో కవితలు రచించవచ్చని సూచించారు.పండుగ ప్రజల్లో కొత్త మార్పులకు దారితీయాలనే ఆకాంక్షను ప్రతిబింబించేలా,మూస ధోరణికి భిన్నంగా కవితలు ఉండాలని తెలిపారు.కవులు తమ స్వీయ కవితలను మాత్రమే గానం చేయాలని,గతంలో గానం చేసినవి లేదా పత్రికల్లో ప్రచురితమైనవి కాకుండా నూతనంగా,నవ్యత ఉట్టిపడేలా రచనలు ఉండాలని పేర్కొన్నారు.కవులు తమ కవితలను ఈ నెల 15లోపు 9390553601 నంబరుకు వాట్సాప్ ద్వారా పంపించాలని,అదే నంబరుకు ఫోన్ చేసి ఈ నెల 15లోపు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొనే ప్రతి కవికి సాహితి సమితి పక్షాన సత్కారం ఉంటుందని తెలిపారు. గడువు తర్వాత కవితలు స్వీకరించడం లేదా పేరు నమోదు చేసుకోవడం సాధ్యం కాదని వెల్లడించారు.

## బాలికల పాఠశాలలో వీడ్కోలు సమావేశం..



**జమ్మికుంట, మార్చి 11( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంటలోని జెడ్పీహెచ్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బుదవారం పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో, క్రమశిక్షణతో చదివినప్పుడే మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు. రాబోయే పదవతరగతి పరీక్షలను మనోధైర్యంగా ఎదుర్కొని, మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, వెంకటేశ్వర్లు, రామేశాచారి, భాగ్యలక్ష్మి, ఐలయ్య, రామకుమారి, శ్రీలత, వీరచారి, సారంగపాణి, సారయ్య తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ చివరి రోజులను సద్వినియోగం చేసుకుని క్రమపద్ధతిగా పునశ్చరణ చేయాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని వారికి ధైర్యం చెప్పారు.తదుపరి కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులు తమకు విద్య క్రమశిక్షణ నేర్పిన గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నారు. పాటలు, నృత్యాలు మరియు ఇతర వినోదాత్మక ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.చివరగా ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే పరీక్షల్లో విజయాన్ని సాధించాలని కోరారు.

## తాజ్పూర్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 11** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాలలో బుధవారం రోజు స్వపరిపాల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులు ప్రజా ప్రతి నిధులు , అధికారులు , ఉపాధ్యాయులు కలెక్టర్ , గ్రామ సర్పంచ్ , ఎంఈఓ , ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితర వివిధ పాత్రలు పోషించి ఎంతో చక్కని ప్రతిభను కనబర్చి ముఖ్య అతిధులను ఆకర్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ గారు విచ్చేసి స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో చక్కటి ప్రతిభను కనపరిచారని..మీరు పోషించిన ఈ పాత్రలు భవిష్యత్తులో నిజం చేసుకునే విదంగా ఇష్టంతో కష్ట పడి చదువుకోని..మీ మీ జీవితాల్లో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవ పాత్రదారులకు జ్ఞాపికాలను అందజేసి పాఠశాలకు ఎల్లవేళలా తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సామజిక వేత్త డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. నరేందర్ , ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ , ఏఏఎంసి చైర్మన్ వరిగంటి రమ్య , వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ , మహ్మద్ గాలిబీ , బొమ్మారపు రామక్రిష్ణ , లక్ష్మి , బీట్కూరి మహేష్ , వరిగంటి మానస , షేక్ అహ్మద్ , ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లి దండ్రులు , గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందించే తాగునీరు పూర్తిగా శుద్ధితో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**



**కల్వకుర్తి. మార్చి11మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణాల్లో నివసించే ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజూ అందించే త్రాగునీరు సురక్షితంగా ఉండేలా పూర్తిస్థాయిలో శుద్ధి చేసి సరఫరా చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ఆధ్వర్యంలోకొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు.నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలుతెలుసుకున్నారు.శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు,ఫిల్టరేషన్ వ్యవస్థ,ల్యాబ్‌లోనిర్వహిస్తున్నపరీక్షలసామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూత్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించేత్రాగునీరుపరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితేవెంటనేపరిష్కరించాలనిఅధికారులనుఆదేశించారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటినిర్లక్ష్యంఉండకూడదని స్పష్టం చేశారు.ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు.అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు.ఈకార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తాహసిల్దార్ ఇతర అధికారులు సంబంధిత శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**జహీరాబాద్, మార్చి 11 (మన వార్త):** దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డిడిఎస్ మహిళ సంఘాల ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ నుండి కేఫ్ ఎత్నిక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్థానిక న్యాయమూర్తి జి కవితా దేవి, మున్సిపల్ చైర్మన్ కె శిరీష, డిడిఎస్ డైరెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయి అన్ని రంగాల్లో ముందుకు రావాలని, అప్పుడే వారి ఆత్మ గౌరవానికి విలువ ఉంటుందని అన్నారు. మహిళలు పురుషులతో బేరసారాలకు పోకుండా, సామరస్యంగా ఒకరి పై ఒకరికి గౌరవం ఉండేలా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చెయ్యాలని అన్నారు.

## విద్యార్థులకు చికెన్ తో భోజనం ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్



**శంకరపట్నం:మార్చి11(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ ఉప సర్పంచ్ దండు రాజేష్ బుధవారం విద్యార్థులకు,ఉపాధ్యాయులకు చికెన్ తో భోజనం ఏర్పాటు చేశారు.విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ,, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థుల చదువు,స్థాయి,క్రమశిక్షణ,లక్ష్యసాధనపై ఉపాధ్యాయులతో చర్చించారు.ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.పరిశుభ్రత, పోషకాహారం,విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఆయన వెంట ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కుళ్ళి పోయిన మనిషి మృతదేహం లభ్యం

**జహీరాబాద్, మార్చి 11 (మన వార్త):** గుర్తు తెలియని కుళ్ళిపోయిన మనిషి మృతదేహం లభ్యమైనట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ కె రాజేందర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి బూచినెల్లి గ్రామ శివారు మాణిక్ అనే రైతు పొలంలో, గుర్తు తెలియని సుమారు 35 - 40 సంవత్సరముల మధ్య వయస్సు గల పురుషుడి మృతదేహాన్ని వ్యవసాయ పొలం యజమాని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని గమనించి, సుమారు 10 రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని పేర్కొన్నారు. రైతు మాణిక్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ప్రెస్ క్లబ్ గంభీరావుపేట మండల అధ్యక్షుని పరామర్శించిన కొండూరి రవీందర్రావు



**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 11** గంభీరావుపేట మండల కేంద్రంలో ని ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు రహీం ఇటీవల కన్ను ఆపరేషన్ జరిగింది కావున ఈరోజు వారిని పరామర్శించడానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శించారు మరియు మేజర్ గ్రామపంచాయతీ గంభరాపేట గ్రామ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి వహీద్ పాప గారి వెంకటస్వామి వారిని పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రహీం తొందరగా కోలుకోవాలని వారు పరామర్శించారు

## వేతనాలు వెంటనే అందించాలని వైద్యాధికారికి వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్లు



**రాయపోల్ మార్చి 11 (మన వార్త):**రెండు నెలలుగా పారితోషికం అందకపోవడంతో కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా మారిందని ఆశ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లుగా రాయపోల్ ఆరోగ్య కేంద్రం పరిధిలో విధులు నిర్వహిస్తున్నమని, కానీ వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికే నిత్యావసర ఖర్చులు పెరిగిపోవడంతో జీవనోపాధి సాగించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. తమకు రావాల్సిన పారితోషికం వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.బీఆర్‌టీయూ అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి ఈ సమస్యపై చర్చించగా, రెండు నెలల పారితోషికం విడుదల అయ్యే వరకు విధులకు హాజరు కాకూడదని, ఎటువంటి రిపోర్టులు సమర్పించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పారితోషికం ఆలస్యమవడం వల్ల కుటుంబాల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు.అందువల్ల వెంటనే పెండింగ్‌లో ఉన్న రెండు నెలల పారితోషికాన్ని విడుదల చేసి తమ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. లేదంటే యూనియన్ ఆధ్వర్యంలో మరింతగా ఉద్యమాలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు  సుజాత,నవిత, నాగమణి, యాదమ్మ, భాగ్యలక్ష్మి, రజిత, వనజ, నవిత, సవిత, లక్ష్మి, రేణుక, జ్యోతి, సునీత,బాలమణి, మార్తా, భాగ్యలక్ష్మి, భార్గవి, సుకన్య, గిరిజ, రేణుక, లత, కవిత, లావణ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ రాచర్ల గొల్లపల్లిలో ఈరోజు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**ఎల్లారెడ్డి పేట మార్చి: 11 (మన వార్తా ప్రతినిధి)** విద్యార్థులకు వేడుకలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గొల్లపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కొండ రమేష్ గౌడ్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్  జనగామ రమ, ఉప సర్పంచ్  పొన్నాల మణెమ్మ శ్రీనివాస్ రెడ్డి, మరియు పాలకవర్గం, పాఠశాల కొండ అంజన్న , పాటి దేవయ్య తదితరులు హాజరైనారు. సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి పరీక్షలు చక్కగా రాసి మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు  పి.మురలీధర్  ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి.

## విద్యాసంస్థ పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించం,గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి



**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**

**కల్వకుర్తి. మార్చ్ 11. మన వార్తా ప్రతినిధి** వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణసాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు.తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ లో సరుకులు చెక్ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు.విద్యార్థులతోఆప్యాయంగా పలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతోమాట్లాడుతూగురుకులాలఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులుకలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగాఎవరూవ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు.గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటినితక్షణమేఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ,నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు.ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు.ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు.సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు.ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు పరీక్షలుకొనసాగుతున్నందున వారి విద్యాభ్యాసం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంటే కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## కె.బి.అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**గజ్వేల్ మార్చ్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో  ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కె.బిఅర్ ఫౌండేషన్ కొన్యాల బాల్ రేడ్డి చైర్మన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరామ ఫౌండేషన్ చైర్మన్ బోయిని రామచంద్రం ఆకుల ప్రభాకర్ గ్రామ యూత్ సభ్యులు కలిసి పరీక్ష పాడ్స్ ,పెన్నులను అందజేశారు ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకుల ప్రభాకర్ కె.బిఅర్  ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేస్తున్నారని  ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి  పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యనభ్యసించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పదో తరగతితోనే చదువులు నిలిపివేయకుండా ఉన్నత విద్యలను అభ్యసించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో  ఉపాధ్యాయులు ఆఫీజ్ పీఈటి యుత్ అధ్యక్షుడు ం నరేష్,సభ్యులు మంద మనోజ్, పోతురాజు నరేశ్,  అజయ్ కుమార్, శశి,సాయికిరణ్, కనకరాజు,ప్రశాంత్, భాస్కర్,  ప్రశాంత్ ,తదిరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ విడ్కోలు





**సిరిసిల్ల , మార్చ్ 11,మన వార్త.**సిరిసిల్లలోని స్థానిక కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దాసరి రవీందర్  అధ్యక్షతన  పదవ తరగతి విద్యార్థులకు బుధవారం తొమ్మిదవ  తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు  వేడుకలను నిర్వహించారు. ఈ సమావేశంలో  అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరిపెద్ది ఉమా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పరీక్షలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులో రాణించాలన్నారు, అనంతరం 29వ వార్డు కౌన్సిలర్ అయిన గెంట్యాల శ్యామల శ్రీనివాస్  మాట్లాడుతూ  పదో తరగతి అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో ముఖ్యమైన దశ, ఈ దశలో మీరు చేసే కృషి, భవిష్యత్తులో మీ విద్యా మార్గాన్ని నిర్ణయిస్తుంది. పరీక్షలను భయంగా కాకుండా ఒక అవకాశంగా భావించండి. మీరు ఏడాది పొడవునా నేర్చుకున్న జ్ఞానాన్ని చూపించే మంచి అవకాశం ఇది. ప్రతిరోజూ సమయపాలనతో చదవడం, పునశ్చరణ చేయడం, మన ఉపాధ్యాయులు మీ విజయానికి ఎప్పుడూ మార్గదర్శకులుగా ఉంటారు. వారి సలహాలు పాటిస్తే మీరు ఖచ్చితంగా మంచి మార్కులు సాధిస్తారు. మీరు అందరూ మీ కుటుంబానికి, పాఠశాలకు మరియు జిల్లాకు గర్వకారణం కావాలని  అన్నారు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ  మీరు అందరూ మంచి ఫలితాలు సాధించి మా మా పాఠశాలకు పేరు తేవాలని అన్నారు,  అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంప్రదాయ  నృత్యాలు చేసి అలరించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు, తొమ్మిదో తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 11** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి , మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవి , వైస్ ఛైర్మన్ పోతంశెట్టి మంజుల తో  కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ  శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ ముందుకు సాగుతున్నారన్నారు.  మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో మహిళల అభివృద్ధి , భద్రత , సాధికారత కోసం అధికారులు సమిష్టిగా పని చేస్తున్నారని అన్నారు. మహిళలు విద్య , ఉపాధి , స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించు కొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింహా రావు , పౌర సరఫరాల అధికారి రోజా రాణి , ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతి నిధులు , మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మహిళలను సత్కరించి అభినందించారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత




**రాయపోల్ మార్చి 11 (మన వార్త):**రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ రాంసాగర్ ఆరవ వార్డు సభ్యులు చిట్టమైన స్వామి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించి పాఠశాలకూ గ్రామానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, యాదయ్య, నవీన్ కుమార్, మహేష్, శ్యామ్ సుందర్ శర్మ, శ్రీమతి మంజుల, సుజాత, ఉమారాణి మేడంలు, పీఈటీ అనీఫ్, సీఆర్పీ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**రాయపోల్ మార్చి 11 (మన వార్త):**మండలంలోని తిమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ సహవిద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా తరగతులను నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి నాయకులని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లిలో ఆరు ఇండ్లలో చోరీ...

**- దొంగతనం జరిగిన ఇండ్లను పరిశీలించిన ఏసీపి:మాధవి...**
**- క్లూస్ టీం తో వేలిముద్రల సేకరణ...**

**శంకరపట్నం:మార్చి11(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి ఆరు ఇండ్లలో చోరికి పాల్పడ్డారు దొంగలు. పోలీసులు,బాధితుల కథనం



ప్రకారం.. శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన సూరం ప్రతాప్,కొండపాక దేవయ్య,ఓదెల సత్యనారాయణ,గుర్రం శ్రీహరి,ఏగుర్ల తిరుపతితో పాటు మరొకరు ఇంటికి తాళాలు వేసి బంధువుల ఊర్లకు వెళ్లారు. ఇంటికి తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా దొంగలు తాళాలు పగలగొట్టి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. బంగారు,వెండి ఆభరణాలతో పాటు దొంగలు నగదును దోచుకెళ్లారు. బుధవారం తెల్లవారుజామున సమాచారం అందుకున్న హుజురాబాద్ ఏసిపి మాధవి,రూరల్ సీఐ వెంకటి,ఎస్సై శేఖర్ రెడ్డి మెట్పల్లి గ్రామానికి చేరుకొని దొంగతనాలు జరిగిన ఇండ్లను పరిశీలించారు. క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగలు పొద్దున రెక్కీ నిర్వహించి రాత్రంతా దొంగతనాలకు పాల్పడుతున్నారని పోలీసు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేనున్నట్లు ఎస్ ఎస్ శేఖర్ రెడ్డి తెలిపారు.

## వార్డులలో పారిశుధ్య పనులు పూర్తి చేస్తాం..



**జమ్మికుంట, మార్చి 11(మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పారిశుధ్య పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8,9,11వార్డులలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు బుదవారం పర్యటించి, వార్డులలో ఉన్న పారిశుధ్య పనులు, ఎలెక్ట్రిషన్ పనులను పరిశీలించి, వార్డులలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో నెలకొన్న శానిటేషన్, ఎలెక్టీషన్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ, కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, పొనగంటి రామ్మూర్తి, పొనగంటి విష్ణు వర్ధన్, ఏఈ వికాస్, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, టిపిఎస్ దీపిక, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వవైద్య కళాశాల స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్...

**-చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 11** యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధ వారం పరిశీలించారు.



ఈ సందర్భంగా నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించి , అక్కడ చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పటి నుండి ప్రారంభించారని , ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్ల పనులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు , వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉ ండేలా చూడాలన్నారు. వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య కళాశాల పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా , ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. పనులు ఎప్పుడూ ప్రారంభించారు. వైద్య కళాశాల బిల్డింగ్ నమూనా మ్యాప్ ను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు , ఇంజనీరింగ్ విభాగం డి.ఈ మరియు తహశీల్దార్ పాల్గొన్నారు.

# బీడీ కార్మికురాలు మృతి..



**-సంతాపం తెలిపిన పలువురు నాయకులు...**

**జమ్మికుంట, మార్చి 11( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని డిసీఎమ్మెస్ కాంప్లెక్స్ ప్రాంతంలో నివసిస్తూ బీడీ కార్మికురాలు కష్టపడి జీవనం సాగిస్తున్న కుటుంబంలో అకస్మాత్తుగా చోటుచేసుకున్న విషాదం స్థానికులను కుటుంబ సభ్యులను కలచివేసింది. దీకొండ నిర్మల (55 )భర్త దీకొండ సత్యనారాయణ. భార్య ఆకస్మికంగా గుండె పోటు రావడంతో మృతి చెందడంతో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కష్టపడి పనిచేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే భార్యాభర్తలు స్థానికులకు. బంధువులకు అందరితో కలిసిమెలిసి ఉండేది మంచి కుటుంబంగా పేరు తెచ్చుకున్నారు. శుభకార్యంలో ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. మరిది కొడుకు వివాహం ఎంతో ఘనంగా జరిగింది. ఆ పెళ్లి వేడుకలో బంధుమిత్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని అందరితో ఆత్మీయంగా మాట్లాడారు. అందరితో కలిసిమెలిసి నవ్వుతూ మాట్లాడితే చూసి బంధువులు, స్నేహితులు ఎంతో సంతోషించారు. కానీ అదే రాత్రి అనూహ్యంగా గుండె పోటు రావడంతో పరిస్థితి విషమించింది. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ ప్రాణాలు నిలువలేకపోయాయి. క్రితం వరకు ఆనందంగా తిరిగిన వ్యక్తి అకస్మాత్తుగా గుండె పోటు తో మరణించడం కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. మరణ వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. బంధువులు, స్నేహితులు,పరిచయస్తులు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎవరి నోట వినినా ఎంతో మంచిది అందరితో కలుపుగోలుగా ఉండేది, ఎప్పుడూ ఎవరికీ కీడు కోరని మనసున్న వ్యక్తి అని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నాలుగు రోజుల క్రితం వరకు తమతో కలిసి ఆనందంగా మాట్లాడిన వ్యక్తి ఈరోజు లేదు అని తెలుసుకుని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. "నిన్నగానీ మొన్నగానీ మాతోనే నవ్వుతూ మాట్లాడిన ఆమె ఇలా అకస్మాత్తుగా మమ్మల్ని వదిలి వెళ్లిపోవడం మేము తట్టుకోలేకపోతున్నాం" అని కుటుంబ సభ్యులు, బంధువులు దుఃఖభరితంగా తెలిపారు. స్థానికులను కూడా తీవ్రంగా కలచివేసింది. మృతి పట్ల స్థానికులు, బీడీ కార్మికురాలు, పరిచయస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని కోరుతున్నారు. ఈ ఘటనతో డిసిఎంఎస్ కాంప్లెక్స్ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. చివరిసారిగా చూసేందుకు బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటితో వీడ్కోలు పలికారు.

## జర్నలిస్టులకూ ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం...

**-టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులతో వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 11, మనవార్త.** ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేస్తున్న ఆరోగ్య పథకాన్ని



జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకూ వర్తింపజేసే అంశంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ స్కీం ను జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) బృందం బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ, జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో చర్చించి హెల్త్ పాలసీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసినవారిలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఈ.చంద్ర శేఖర్, బి జగదీశ్వర్ ఉన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి వారి సేవలో యెల్ల పోశెట్టి....



**వేములవాడ మార్చి 11 ( మన వార్త ప్రతినిధి )**బుధవారం రోజున వరంగల్ జిల్లాలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అయినవోలు నందు తెలంగాణ ఉద్యమ కళకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పట్నాలు వేసి బోనాలు చెల్లించారు. తధానంతరం స్వామి వారి సన్నిధిలో ఎల్ల పోశెట్టి సరిత మనవరాలు బుడిగే అక్షయ దీపికలతో కలిసి మొక్కలు చెల్లించుకున్నారు తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కళాకారులు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ పాలేటి రమేష్ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాగుల సుధాకర్ వరంగల్ జిల్లా కన్వీనర్ పాలేటి రాజు ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్ గబ్బిట కృష్ణ షార్ట్ ఫిలిం హీరో ప్రశాంత్ తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి కి ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఎలక్షన్ మెనీ ఫోస్ట్ లో తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అయినవోలు మల్లికార్జున స్వామి వారికి పూజలు చేయడం మాకు సంతోషకరమైన విషయం అని చెప్పారుఅనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర చాలా గొప్పదని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన హామీలను తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు కచ్చితంగా నెరవేర్చాలని కోరడం జరిగింది నేను వరంగల్ జిల్లాకు రాగానే నన్ను స్వాగతిస్తూ సన్మానం చేసిన మా ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులకు ధన్యవాదాలు అని తెలుపుతున్నారు.

## రాజన్నసిరిసిల్ల జిల్లా పాస్టర్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న విప్...



**వేములవాడ మార్చి 11 ( మన వార్త ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి, విలువలను పెంపొందించడంలో పాస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మతపరమైన సేవలతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా పాస్టర్లు ప్రజల్లో మంచి మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో కూడా నాయకులు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.. గతంలో జడ్పిటిసి ఎంపీపీగా పని చేసిన సమయం నుండి తమ వద్దకు వస్తున్నట్లు తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో 1 కోటి 30 లక్షలతో క్రిస్టియన్ భవన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రిస్మస్ సందర్భంగా రిజిస్టర్ అయిన చర్చలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు..

## రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ మార్చి 11 (మన వార్త )**వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ఎల్లారెడ్డి పేట మార్చి 11 : (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట ఏఎంసి చైర్మన్ కోమిరిశెట్టి విజయ లక్ష్మి తిరుపతి పటేల్ దంపతుల కుమారుడు నాగార్జున పటేల్ వర్ష వివాహమహోత్సవం ఈనెల 8న జరిగింది.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రిసెప్షన్ వేడుక నేవూరి లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన వేడుకల్లో ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఏఎంసి చైర్ పర్సన్ ఎస్.కె సాబేర బేగం గౌస్ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీను, లక్ష్మారెడ్డి, హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు, ఉప సర్పంచులు మధుసూదన్ రెడ్డి ,జజ్జరి దేవేందర్, వెంకట్ రెడ్డి, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, గుర్రపు రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జిల్లా రైస్ మిల్లర్స్



**శంకరపట్నం:మార్చి11(మనవార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన రైస్ మిల్ యజమాని భార్య తణుకు స్వప్న ఇటీవల ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వప్న కుటుంబ సభ్యులకు రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,అధ్యక్షులు నర్సింగరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నమనేని సుధాకర్ రావు,ప్రభాకర్ రావు,జిల్లా కార్యదర్శి కరుణాకర్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రశీజాన్ ఇఫ్తార్ విందుకు హాజరైన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 11, మనవార్త.** ఉప్పల్ సర్కిల్ లోని బీరప్పగడ్డ డివిజన్‌లో కెకేఆర్ గార్డెన్‌లో ఖురేషీ బ్రదర్స్ నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరయ్యారు. పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి, మధు హాజరై అందరికీ రశీజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు, స్నేహితులు మరియు ముస్లిం సమాజానికి చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ విందులో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేద ముస్లిం మహిళలకు రమజాన్ కిరాణా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ఖురేషీ బ్రదర్స్‌ను అభినందిస్తూ, అవసరమైన వారికి సహాయం చేస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

# ట్రంప్ ప్రకటన ప్రభావం..



**– బంగారం జంప్, వెండి ధర భారీగా పెరుగుదల...**

**న్యూఢిల్లీ,** అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాల ప్రభావంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో ప్రపంచ మార్కెట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇరాన్‌తో యుద్ధం ముగింపు దశకు చేరిందనే సంకేతాలు రావడంతో క్రూడ్ ఆయిల్ ధరలు పడిపోయాయి. దీంతో పెట్టుబడిదారులు మళ్లీ బంగారంపై దృష్టి సారించడంతో పసిడి ధరలు ఎగబాకాయి. వెండి ధర కూడా గణనీయంగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఒక్కసారిగా పెరిగి ఔన్స్‌కు 125 డాలర్లు ఎగిసి 5218 డాలర్ల స్థాయికి చేరింది. అదే సమయంలో వెండి ధర కూడా పెరిగి ప్రస్తుతం ఔన్స్‌కు సుమారు 88.81 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్లో కూడా బంగారం ధరలు పెరిగాయి. 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 10 గ్రాములకు సుమారు 650 రూపాయలు పెరిగి 1,48,850 రూపాయలకు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు 1,62,380 రూపాయలుగా నమోదైంది. మరోవైపు దేశీయ మార్కెట్లో వెండి ధర ఒక్కరోజులోనే భారీగా పెరిగింది. కిలో వెండి ధర దాదాపు 10 వేల రూపాయలు పెరిగి మళ్లీ 3 లక్షల రూపాయల మార్క్‌ను తాకింది. బులియన్ మార్కెట్లో ధరలు రోజంతా మారుతూ ఉండటంతో బంగారం లేదా వెండి కొనుగోలు చేసే ముందు స్థానిక మార్కెట్ ధరలను తెలుసుకోవడం మంచిదని వ్యాపార వర్గాలు సూచిస్తున్నాయి.

# వోక్స్‌వ్యాగన్‌లో భారీ ఉద్యోగాల కోత..



**– 2030 నాటికి 50 వేల మందికి లేఆఫ్...**

**బెర్లిన్,** జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ భారీ స్థాయిలో ఉద్యోగాల కోతను ప్రకటించింది. 2030 సంవత్సరం నాటికి సుమారు 50 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు సంస్థ వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు సంస్థ లాభాలను నిలబెట్టుకోవడం కోసం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, పరిశోధన మరియు అభివృద్ధి, ఉత్పత్తి విభాగాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ముందుగా భావించిన 35 వేల ఉద్యోగాల కోతను ఇప్పుడు 50 వేల వరకు పెంచడం ఆటోమొబైల్ రంగంలో చర్చనీయాంశంగా మారింది. ఈ భారీ లేఆఫ్ నిర్ణయానికి ప్రధాన కారణం చైనా ఎలక్ట్రిక్ వాహన కంపెనీల నుంచి పెరుగుతున్న పోటీ అని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా బీవైడీ వంటి సంస్థలు తక్కువ ధరలకు ఎలక్ట్రిక్ కార్లను యూరప్ మార్కెట్లోకి తీసుకురావడంతో వోక్స్‌వ్యాగన్ అమ్మకాలు ప్రభావితమయ్యాయి. దీనికి తోడు అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు కూడా కంపెనీ ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడిని పెంచాయి. ఈ నేపథ్యంలో సుమారు 15 బిలియన్ యూరోల ఖర్చులను తగ్గించాలనే లక్ష్యంతో ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. ఈ నిర్ణయం కేవలం ఉద్యోగులపైనే కాకుండా ఆటోమొబైల్ సరఫరా వ్యవస్థపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. అయితే సంస్థలో మిగిలిన సిబ్బంది కీలక ప్రాజెక్టులు, కొత్త ఆవిష్కరణలపై మరింత దృష్టి పెట్టాలని కంపెనీ యాజమాన్యం సూచించింది. మారుతున్న ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సంస్థను పునర్నిర్మించేందుకు ఈ మార్పులు అవసరమని కంపెనీ పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లో తన స్థాయిని మరలా బలపరచేందుకు వోక్స్‌వ్యాగన్ తీసుకున్న ఈ చర్యలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాల్సి ఉంది.

# హ్యుందాయ్ వెన్యూ కొత్త వేరియంట్ విడుదల..




**– కస్టమర్లను ఆకట్టుకుంటున్న ఫీచర్లు...**

**న్యూఢిల్లీ,** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ తన కాంపాక్ట్ ఎస్‌యూవీ కు సరికొత్త వేరియంట్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. వినియోగదారుల నుంచి వస్తున్న మంచి స్పందన నేపథ్యంలో కంపెనీ 'హెచ్‌ఎక్స్8 డీజిల్ ఆటోమేటిక్' అనే కొత్త వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర సుమారు 13,69,900 రూపాయలుగా నిర్ణయించారు. ఇటీవల వెన్యూ మోడల్ ఒక లక్ష బుకింగ్‌ల మైలురాయిని దాటడంతో కంపెనీ ఈ కొత్త వేరియంట్‌ను తీసుకువచ్చింది. ఈ కొత్త వేరియంట్‌లో 1.5 లీటర్ సీఆర్‌డీఐ డీజిల్ ఇంజిన్‌తో పాటు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను అందించారు. ఇది శక్తివంతమైన పనితీరుతో పాటు సాఫీగా డ్రైవింగ్ అనుభూతిని అందించేలా రూపొందించబడింది. ఆధునిక కస్టమర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మోడల్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు కంపెనీ తెలిపింది. ఫీచర్ల విషయానికి వస్తే ఇందులో ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్లు, ఎలక్ట్రిక్ నాలుగు దిశల డ్రైవర్ సీట్ అడ్జస్ట్‌మెంట్, ఆటో హోల్డ్‌తో కూడిన ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్, ప్యాడిల్ షిఫ్టర్లు వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. అలాగే ఎకో, నార్మల్, స్పోర్ట్ వంటి డ్రైవ్ మోడ్స్‌తో పాటు సాండ్, మడ్, స్నో వంటి ట్రాక్షన్ మోడ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సాంకేతికతతో కూడిన ఫీచర్ రిచ్ వాహనాలను అందించడంలో తమ నిబద్ధతను ఈ కొత్త వేరియంట్ ద్వారా మరోసారి చాటుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మోడల్ మార్కెట్లోకి రావడంతో కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో పోటీ మరింత పెరగనున్నట్లు ఆటోమొబైల్ నిపుణులు భావిస్తున్నారు.

## జగపతి బాబు 'వదలా' గ్లింప్స్ విడుదల..




**హైదరాబాద్,** జగపతి బాబు, లయ, హృతిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వదలా' ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వైవిధ్యమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆకెళ్ల వి. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ మరియు కిశోర్ నాయుడు సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. విడుదలైన గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గ్లింప్స్‌ను పరిశీలిస్తే ఒక వ్యక్తి జీవితం మరియు అతని చుట్టూ అల్లుకున్న రహస్యాల నేపథ్యంలో సాగే ఉత్కంఠభరిత కథగా సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా జగపతి బాబు నటన, ఆయన పాత్ర తీరు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. చాలా కాలం తర్వాత నటి లయ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించబోతుండటం ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్లింప్స్‌లో కనిపించిన దృశ్యాలు, నేపథ్య సంగీతం సినిమాలోని తీవ్రతను మరియు ఉత్కంఠను బలంగా ప్రతిబింబిస్తున్నాయి. భావోద్వేగం మరియు సస్పెన్స్ అంశాలను కలగలిపిన ఒక విభిన్న కథతో ఈ చిత్రం రూపొందినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణానంతర పనులు వేగంగా కొనసాగుతున్నాయి. విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ నేపథ్యంలో 'వదలా' చిత్రంపై సినీ అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది.

## ఆమిర్ ఖాన్ తనయుడితో సాయి పల్లవి జంటగా 'ఏక్ దిన్'




**ముంబై,** బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు దక్షిణాది నటీమణి సాయి పల్లవి జంటగా నటించిన తాజా చిత్రం 'ఏక్ దిన్' ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఆసక్తికరమైన ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమా ఇప్పటికే సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. ఈ సినిమా కథ ప్రత్యేకమైన భావోద్వేగ ప్రేమకథగా రూపొందింది. ఒక యువతి తన జీవితంలో కేవలం ఒకే ఒక్క రోజు మాత్రమే ఒక యువకుడితో ప్రేమగా గడపాలని కోరుకోవడం అనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది. భావోద్వేగాలతో కూడిన ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు చిత్రీకరించినట్లు ట్రైలర్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రంతో సాయి పల్లవి హిందీ చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇప్పటికే దక్షిణాది చిత్రాల్లో తన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆమె బాలీవుడ్‌లో కూడా తన ప్రతిభను చూపించనున్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. జునైద్ ఖాన్ కూడా ఈ చిత్రంతో ప్రేక్షకులకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ చిత్రానికి సంగీతం రామ్ సంపత్ అందించగా ప్రముఖ గాయకుడు అరిజిత్ సింగ్ పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో 'ఏక్ దిన్' ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

## ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ విడుదల తొలి మ్యాచ్‌లో బెంగళూరు హైదరాబాద్ పోరు




**ముంబై,** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన తొలి దశ షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి బుధవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 12 వరకు మొత్తం ఇరవై మ్యాచ్‌లు జరగనున్నాయి. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రస్తుతానికి తొలి పదహారు రోజుల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసినట్లు మండలి తెలిపింది. పోలింగ్ తేదీలు ఖరారైన తరువాత పూర్తి షెడ్యూల్‌ను ప్రకటిస్తామని స్పష్టం చేసింది. ఈ సీజన్‌కు మార్చి 28న ఘనంగా తెరలేవనుంది. బెంగళూరులోని చిన్నస్వామి క్రీడాంగణంలో జరిగే ప్రారంభ మ్యాచ్‌లో ప్రస్తుత ఛాంపియన్ బెంగళూరు జట్టు మరియు హైదరాబాద్ జట్టు తలపడనున్నాయి. రెండో మ్యాచ్‌లో ముంబై జట్టు మరియు కోల్‌కతా జట్టు పోటీ పడనున్నాయి. ఈ సీజన్‌లో మొత్తం ఎనభై నాలుగు మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తొలి దశలో బెంగళూరు, ముంబై, గువాహటి, న్యూ చండీగఢ్, లక్నో, కోల్‌కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వంటి పది వేదికల్లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ షెడ్యూల్‌లో నాలుగు డబుల్ హెడ్డర్ మ్యాచ్‌లు ఉండగా మధ్యాహ్నం మ్యాచ్‌లు మూడున్నర గంటలకు, సాయంత్రం మ్యాచ్‌లు ఏడున్నర గంటలకు ప్రారంభమవుతాయి. సీజన్‌లోని తొలి డబుల్ హెడ్డర్ ఏప్రిల్ 4న జరుగనుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రీడాంగణంలో ఢిల్లీ జట్టు మరియు ముంబై జట్టు మధ్య తొలి మ్యాచ్ జరగనుండగా, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రీడాంగణంలో గుజరాత్ జట్టు మరియు రాజస్థాన్ జట్టు మధ్య రెండో మ్యాచ్ జరుగుతుంది. కొన్ని జట్లు తమ తొలి హోమ్ మ్యాచ్‌లను వేరే వేదికల్లో ఆడనున్నాయి. రాజస్థాన్ జట్టు తమ తొలి రెండు హోమ్ మ్యాచ్‌లను గువాహటిలో ఆడనుండగా, పంజాబ్ జట్టు తమ తొలి హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లోని పీసీఏ క్రీడాంగణంలో ఆడనుంది. ఇక ఈ సీజన్ మొత్తం మీద బెంగళూరు జట్టు ఐదు హోమ్ మ్యాచ్‌లను బెంగళూరులో, రెండు మ్యాచ్‌లను రాయ్‌పూర్‌లో ఆడనుంది. పంజాబ్ జట్టు నాలుగు మ్యాచ్‌లకు న్యూ చండీగఢ్, మూడు మ్యాచ్‌లకు ధర్మశాల ఆతిథ్యం ఇవ్వనుండగా, రాజస్థాన్ జట్టు మూడు మ్యాచ్‌లను గువాహటిలో, నాలుగు మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడనుంది. అయితే బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లకు కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నుంచి అనుమతి అవసరమని నిర్వాహకులు తెలిపారు. మార్చి 13న ఈ కమిటీ చిన్నస్వామి క్రీడాంగణాన్ని తనిఖీ చేసి మ్యాచ్‌ల నిర్వహణ ఏర్పాట్లపై పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకోనుంది.

## టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు టాప్ 2 మనోళ్లే




**దుబాయ్,** అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో భారత క్రికెటర్లు తొలి రెండు స్థానాలను కైవసం చేసుకోవడం విశేషంగా నిలిచింది. భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ప్రదర్శనతో టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానాన్ని దక్కించుకున్నాడు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా తన స్థిరమైన ఆటతీరుతో రెండో స్థానానికి చేరుకున్నాడు. దీంతో బ్యాటింగ్ విభాగంలో తొలి రెండు స్థానాల్లో భారత ఆటగాళ్లే నిలవడం విశేషంగా మారింది. ఇక భారత మధ్యవరుస బ్యాటర్లు కూడా తొలి పది స్థానాల్లో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. యువ ఆటగాడు తిలక్ వర్మ ఏడో స్థానంలో కొనసాగుతుండగా, అనుభవజ్ఞుడు సూర్యకుమార్ యాదవ్ తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. కేరళకు చెందిన వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఒకేసారి పద్దెనిమిది స్థానాలు ఎగబాకి ఇరవై రెండో స్థానానికి చేరుకుని అందరి దృష్టిని ఆకర్షించాడు. బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో కొనసాగుతుండగా, జస్ప్రీత్ బుమ్రా ఆరో స్థానంలో ఉన్నాడు. భారత ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో స్థిరమైన ప్రదర్శన చేయడంతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో భారత్ ఆధిపత్యం కొనసాగుతోందని క్రికెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com